సాక్షి
పశ్చిమగోదావరి

బుధవారం । 11 । అక్టోబర్ । 2023



పారిజాత గిరిలో పవిత్రోత్సవాలు

జంగారెడ్డిగూడెం: వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ఆరాధన, తదితర కార్యక్రమాలు నిర్వహించారు.



కిటకిటలాడిన మద్ది

జంగారెడ్డిగూడెం రూరల్: మద్ది అంజనేయ స్వామి క్షేత్రం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. 108 ప్రదక్షిణలు చేసి భక్తుల తమ మొక్కలు తీర్చుకున్నారు.

వైద్య ఆరోగ్యశాఖ ఆర్‌జేడీగా నియామకం



ఏలూరు టౌన్: జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా పనిచేస్తోన్న జీ.రత్నకుమారి పదోన్నతి పొందారు. వైద్య ఆరోగ్య శాఖ ఆర్ జేడీగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

న్యూస్‌రీల్

అక్రమంగా అబార్షన్ మందుల విక్రయం



తాడేపల్లిగూడెం స్టార్ మెడికల్స్‌లో తనిఖీ చేస్తున్న అధికారులు

తాడేపల్లిగూడెం: అక్రమంగా అబార్షన్ మందులు, మత్తు మందులు, వయాగ్రా వంటి మందులను విక్రయిస్తున్న పట్టణంలోని ఒక మెడికల్ దుకాణంపై డ్రగ్ కంట్రోల్ అధికారులు సోమవారం దాడి చేశారు. స్థానిక శేష్ మహల్ రోడ్డులో స్టార్ మెడికల్స్ పేరిట దుకాణం నిర్వహిస్తున్న వ్యక్తి ఎలాంటి బిల్లులు లేకుండా, అధిక ధరకు మందులను విక్రయిస్తున్నట్టు వచ్చిన సమాచారంతో ఏలూరులోని అసిస్టెంటు డైరెక్టర్ పర్యవేక్షణలో తణుకు, భీమవరానికి చెందిన డ్రగ్ ఇనస్పెక్టర్లు దుకాణంపై దాడి చేశారు. వివిధ బ్యాచ్‌లకు చెందిన పది రకాల మందులను స్వాధీనం చేసుకున్నారు. అబార్షన్ కిట్స్, అల్ప్రాజోలమ్ ట్యాబ్లెట్లు, సిల్‌డినాఫిల్ సిట్రేట్ ట్యాబ్లెట్లు, లెవోన్ ఆర్గెస్ట్రాల్ ట్యాబ్లెట్లు వంటివి స్వాధీనం చేసుకున్నారు. భీమవరం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అబిద్ ఆలీ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. తణుకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఈ దాడిలో మల్లికార్జునరావు పాల్గొన్నారు. షాపు యజమాని సిరాజుద్దీన్‌పై కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న మందుల విలువ రూ.20 వేలకు పైగానే ఉంటుందని అంచనా.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



వీరమళ్ల శివరాజు మృతదేహం

భీమడోలు: జాతీయ రహదారి సూరప్పగూడెం పంచాయతీ శివారు పాతూరు వద్ద మంగళవారం బైక్ అదుపు తప్పిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో పశ్చిమగోదావరి జిల్లా అత్తిలికి చెందిన వీరమళ్ల శివరాజు(32) మృతి చెందగా ఆతని స్నేహితుడు గణేష్‌కు గాయాలయ్యాయి. అత్తిలికి చెందిన శివరాజు ఏలూరులోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. అత్తిలి నుంచి బైక్‌పై ఏలూరు వస్తుండగా పాతూరు వచ్చేసరికి బైక్ అదుపు తప్పడంతో తలకు, ఛాతీకి బలమైన దెబ్బలు తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చున్న గణేష్‌కు గాయాలయ్యాయి. ఇద్దరిని హైవే అంబులెన్స్ సిబ్బంది ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే శివరాజు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గణేష్‌కు వైద్య సాయం అందిస్తున్నారు. భీమడోలు ఎస్సై చావా సురేష్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

21 రోజుల్లోనే వైఎస్సార్ బీమా

- నేరుగా బాధితుల బ్యాంకు ఖాతాల్లో జమ
- గతంలో కంపెనీల నుంచి సాయం అందేందుకు 10 నెలల సమయం



మంత్రి కారుమూరి చేతుల మీదుగా బీమా చెక్కు బాధిత కుటుంబానికి అందజేస్తున్న దృశ్యం (ఫైల్)

భీమవరం(ప్రకాశం చౌక్): కుటుంబాన్ని పోషించే వ్యక్తి ప్రమాదవశాత్తు చనిపోతే ఆ కుటుంబాన్ని వైఎస్సార్ బీమా పథకంలో ప్రభుత్వం ఆదుకుటుంది. బాధిత కుటుంబానికి బీమా సాయం సకాలంలో అందించేలా చర్యలు తీసుకుంటున్నారు. చనిపోయిన వ్యక్తి నామినీకి వేగంగా సాయం అందిస్తున్నారు.

ఈ ఏడాది జులై నాటి నుంచి వైఎస్సార్ బీమా ఆర్థిక సాయాన్ని నేరుగా ప్రభుత్వమే చెల్లిస్తుంది. క్లెయిమ్ చేసిన 21 రోజులోనే లబ్ధిదారుల ఖాతాలో బీమా సొమ్ము జమ చేస్తున్నారు. గతంలో బీమా సొమ్మును కంపెనీలు 6 నెలల నుంచి ఏడాది సమయంలో చెల్లించేవి. దాంతో బాధిత కుటుంబం బీమా సొమ్ము కోసం ఇబ్బందులు పడేవి. కుటుంబ పెద్ద దూరం కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడడం వల్ల ఆదుకునేవారి కోసం ఎదురుచూసేవారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గొప్ప ఆలోచనతో బీమా నేరుగా చెల్లించడం వల్ల కేవలం 21 రోజుల్లో బాధిత కుటుంబానికి అందిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో 1.70 కోట్ల బీమా చెల్లింపు

ఈ ఏడాది జులై నుంచి ఇంతవరకు ఉమ్మడి జిల్లాలో బీమా చేసిన వారిలో 67 మంది ప్రమాదవశాత్తూ చనిపోయారు. 21 రోజుల్లో 34 కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున బీమా సొమ్ము ప్రభుత్వం చెల్లించింది. ఇందుకు రూ 1.70 కోట్లు ఖర్చు చేసింది. జిల్లాల వారిగా చూస్తే పశ్చిమగోదావరి జిల్లాలో జూలై నుంచి ఇంతవరకు 30 మంది చనిపోతే ఇంతవరకు 18 కుటుంబాలకు బీమా సాయం అందించారు. రెండు ప్రాసెస్‌లో ఉన్నాయి. మరో 10 మంది కుటుంబాలకు బీమా చెల్లించాలి. ఏలూరు జిల్లాలో 37 మంది చనిపోతే ఇంతవరకు 16 కుటుంబాలకు బీమా సాయం చెల్లించారు. మరో 21 మందికి బీమా సాయం అందించాలి. పశ్చిమగోదావరి జిల్లాలో సహజ మరణం పొందిన వారు 266 మంది ఉండగా వారికి రూ.2.66 కోట్లు చెల్లించారు. ఏలూరు జిల్లాలో సహజ మరణం పొందిన వారు 381 మంది ఉండగా రూ.3.81 కోట్లు చెల్లించారు.

బీమా చెల్లింపు ఇలా

18 నుంచి 70 ఏళ్ల మధ్య వయస్సు కలిగి ప్రమాదవశాత్తు చనిపోతే రూ.5 లక్షలు, 18 నుంచి 50 ఏళ్ల లోపు సహజ మరణం పొందితే రూ.లక్ష అందిస్తున్నారు. శాశ్వత అంగవైకల్యం పొందితే రూ.5 లక్షలు, పాక్షిక అంగవైకల్యం పొందితే రూ.2.50 లక్షలు ఇస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో వైఎస్సార్ బీమా సౌకర్యం కలిగిన వారు మొత్తం 9,36,000 మంది ఉన్నారు.

ఎవరెవరు అర్హులు

దరఖాస్తుదారులు 18 నుంచి 70 ఏళ్లలోపు ఉండాలి. రేషన్ కార్డు ఉండాలి. కుటుంబంలో సంపాదించే వ్యక్తిగా ఉండాలి. మాగాణి అయితే 2.5 ఎకరాల్లోపు ఉండాలి. మెట్ట 10 ఎకరాల్లోపు ఉండాలి.

21 రోజుల్లోపే బీమా సొమ్ము అందింది



నా భర్త గంగాధరరావు ఆగస్టులో పొలం పనులకు వెళ్తుండగా కరెంటు తీగలు తెగి పడడంతో ప్రమాదవశాత్తూ చనిపోయారు. విషయం తెలుసుకుని అధికారులు సచివాలయ సిబ్బంది ద్వారా వైఎస్సార్ బీమా పథకంలో దరఖాస్తు చేశారు. 21 రోజుల్లోపే రూ.5 లక్షలు మా బ్యాంకు ఖాతాలో జమ చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆపదలో ఉన్న మాలాంటి వారికి ఆర్థిక సాయం చేయడం ఎంతో ఆనందంగా ఉంది.

– యాతం రాజేశ్వరి, పెదమామిడిపల్లి, నర్సాపురం మండలం

వైఎస్సార్ బీమా మా కుటుంబాన్ని ఆదుకుంది



నా భర్త నాగరాజు పెదతాడేపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. నాకు ఇద్దరు పిల్లలు. ఆయన ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ మా కుటుంబాన్ని పోషించేవాడు. అయితే కుటుంబాన్ని పోషించే వ్యక్తిని కోల్పోయి ఆపదలో ఉన్న మాకు వైఎస్సార్ బీమా ఆదుకుంది. 20 రోజుల్లోపే బీమా ఆర్థిక సాయాన్ని మా ఖాతాలో జమ చేశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ఎంతో రుణపడి ఉన్నాం.

– తాడి జేజేశ్వరి, తణుకు

రోగుల్లో మానసిక ధైర్యం పెంచాలి



తణుకులో న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి డి.సత్యవతి

తణుకు అర్బన్: రోగుల మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని మంచి వైద్యసేవలు అందచేయాలని నాలుగో అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయసేవా సంస్థ చైర్‌పర్సన్ డి.సత్యవతి అన్నారు. మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో న్యాయమూర్తి అధ్యక్షతన న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారిలో ఎక్కువ శాతం మానసిక ఆందోళన పెరుగుతుందని అలాంటి వారికి మానసిక ధైర్యం పెంచేందుకు వైద్య సిబ్బంది సహకరించాలని కోరారు. మానసిక ఇబ్బందులతో బాధపడే వారికి ఉచిత న్యాయ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సదస్సులో సైక్రియాటిస్ట్ డాక్టర్ ఎల్ సాయిబాలాజీ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సీహెచ్ నాగేశ్వరరావు, నామినేటెడ్ మెంబరు ముప్పిడి సుబ్బయ్య, సీనియర్ న్యాయవాది కె.వెంకటేశ్వర్లు, న్యాయవాదులు తిర్రే సత్యనారాయణరాజు, అజయ్‌కుమార్, జెస్‌పాల్, నరసింహాచారి, నర్సింగ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

మిస్టర్ ఆంధ్రాకు మండలి చైర్మన్ అభినందనలు



భీమవరంలో శామ్యూల్‌రాజును అభినందిస్తున్న మండలి చైర్మన్ మోషేన్‌రాజు

సాక్షి, భీమవరం: ఎన్టీఆర్ జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేర్–షేర్ స్కూల్ విజయవాడలో నిర్వహించిన మిస్టర్ ఆంధ్రా పోటీలలో భీమవరం గునుపూడికి చెందిన కటికల శామ్యూల్ రాజు 70 కిలోల విభాగంలో మిస్టర్ ఆంధ్రా విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా శామ్యూల్ రాజు మంగళవారం సాయంత్రం శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజును భీమవరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ అతనిని అభినందించి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిస్టర్ ఆంధ్రాగా భీమవరానికి చెందిన వ్యక్తి విజయం సాధించడం భీమవరం ప్రజలందరికీ గర్వకారణం అని ఆయన అన్నారు.

బీసీలకు సీఎం జగన్ పెద్దపీట

- బీసీలంతా ఏకతాటిపైకి రావాలి
- రాష్ట్ర స్థాయి బీసీ ప్రతినిధుల సమావేశంలో మంత్రి కారుమూరి



బీసీ చైతన్యవేదిక సభలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావును సన్మానిస్తున్న దృశ్యం

ఏలూరు (టూటౌన్): రాష్ట్రంలోని బీసీలకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యత ఇస్తూ పెద్ద పీట వేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. బీసీ చైతన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్‌లోని డీసీఎంఎస్ కన్వెన్షన్ హాలులో మంగళవారం సాయంత్రం రాష్ట్ర స్థాయి బీసీ ప్రతినిధుల సమావేశం జరిగింది. పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున బీసీ ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి కారుమూరి మాట్లాడుతూ బీసీలంతా ఏకతాటిపైకి రావాలని పిలుపు నిచ్చారు. బీసీలు ఐక్యంగా విద్య, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించాలని కోరారు. బీసీలంతా కలిసి కట్టుగా పనిచేస్తేనే గౌరవం, గుర్తింపు లభిస్తుందన్నారు. గత నాలుగేళ్ళ నుంచి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో రాష్ట్రంలో జీడీపీ వృద్ధిరేటు పెరిగిందన్నారు. గతంలో పేదరికం 11.5 శాతం ఉండగా నేడు అది 6 శాతానికి చేరుకుందన్నారు. ప్రభుత్వ పథకాల వల్ల ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగిందని గుర్తు చేశారు. పేదలకు పోషకాహారం అందించే విషయంలో గతంలో 24 శాతంగా ఉన్న రాష్ట్రం ప్రస్తుతం 8 శాతానికి పరిమితమైందన్నారు. బీసీల అండదండలతోనే సీఎం వైఎస్ జగన్ తనకు మంత్రి పదవి ఇచ్చారన్నారు. బీసీల జనగణనపై గత పాలకులు దృష్టి పెట్టలేదని.. వారు అప్పట్లోనే దీనిపై చర్య తీసుకుని ఉంటే నేడు ఈ పరిస్థితి తలెత్తేది కాదన్నారు. ప్రతి నియోజకవర్గం, పట్టణ స్థాయిలో బీసీలు సమావేశాలు నిర్వహించి వారి సమస్యలపై సమగ్రంగా చర్చించాలని, తమకు ఎవరైతే మేలు చేస్తున్నారో వారికి తమ మద్దతు ఇవ్వాలని కోరారు.

పదవుల్లో బీసీలకు ప్రాధాన్యం

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ అధికారం చేపట్టిన నాటి నుంచి బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోని 5 ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ల పదవులను బీసీలకు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ బీసీ ప్రతినిధుల సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీసీ మేధావులు పాల్గొనడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర బీసీ కులగణన చేపట్టాలని కోరారు. బీసీల క్రిమీలేయర్‌ను ఎత్తివేయాలని కోరారు. బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణా సంఘం అధ్యక్షుడు పాకా సత్యనారాయణ మాట్లాడుతూ బీసీల కులగణన అంశానికి వచ్చేటప్పటికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నారు. ఒక రాష్ట్రంలో బీసీగా ఉన్న వారు పక్క రాష్ట్రంలో ఓసీలుగా ఉండడం వంటి సమస్యలు ఉన్నాయన్నారు. బీసీలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం వర్తించకుండా చేయాల్సిన అవసరం ఉందన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, పాలకొల్లు వైఎస్సార్సీపీ ఇన్‌చార్జ్ గుడాల గోపిలు మాట్లాడుతూ బీసీల్లో చైతన్యం కలగాలని.. పార్టీలకు అతీతంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో బీసీల సమగ్ర కులగణన జరపాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళల వాటా తేల్చాలని, కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేయాలని తీర్మానించారు. రాష్ట్ర బీసీ నాయకులు డీసీ రమణ, అన్నా రామచంద్రయాదవ్, చలమాల అశోక్ గౌడ్, రెడ్డి అప్పలనాయుడు, ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, లాకా వెంగళరావు తదితరులు మాట్లాడారు. వివిధ బీసీ సంఘాల నాయకులు ఉక్కుసూరి గోపాలకృష్ణ, లక్కోజు రాజ గోపాలాచారి, మల్లిపూడి రాజు, కాట్రు బాలు, ఎం.సూర్యనారాయణ, చిదరబోయిన శ్రీనివాసరావు, చిలకలపల్లి కట్లయ్య, వావిలాల సరళాదేవి, గూడూరి ఉమాబాల పాల్గొన్నారు.

తేమ 17 శాతం మించకూడదు

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ వైస్ చైర్మన్ వీరపాండ్యన్



ఎల్.అగ్రహారంలో మాట్లాడుతున్న పౌర సరఫరాల శాఖ వైస్ చైర్మన్ వీరపాండ్యన్

తాడేపల్లిగూడెం రూరల్: రైతులకు వీలైనంత మేలు చేయాలనేది తమ ఆకాంక్ష అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ వైస్ చైర్మన్ వీరపాండ్యన్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్.అగ్రహారం రైతు భరోసా కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు విధానంపై సీఎం ఆదేశాల మేరకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. గతంలో ధాన్యంలో తేమ ఉంటే మిల్లర్లు కొంత సొమ్ము కట్ చేసుకుని చెల్లించే వారన్నారు. దీనిపై సీఎం దృష్టి సారించారని చెప్పారు. ఈ క్రమంలోనే ఆన్‌లైన్ విధానం ప్రవేశపెట్టామన్నారు. దీనిలో కొంత ఇబ్బంది వచ్చిందన్నారు. కాలక్రమంలో సమస్యలు తొలగిపోయాయన్నారు. ఒక్క రోజులోనే సొమ్ములు చెల్లించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కేంద్రం విధానాలను అనుసరించి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. తేమ శాతం 17 కు మించి ఉండకుండా రైతులు జాగ్రత్త వహించాలన్నారు. కొత్తగా వెహికల్‌కు జీపీఎస్‌ను అమలు చేయాలని కేంద్రం ఆదేశించిందన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ఈ–క్రాప్, ఈకేవైసీ నమోదైతేనే సొమ్ములు సకాలంలో పడతాయన్నారు. కోతలకు మరో 10 నుంచి 15 రోజులు సమయం ఉండటంతో ఆర్‌బీకే సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో 75 కిలోల ధాన్యం బస్తాకు రూ.1530 కాగా, ప్రస్తుతం రూ.1637గా ఉందన్నారు. దీన్నిబట్టి 107 రూపాయలు అదనంగా రైతుకు లభిస్తుందన్నారు. తేమ శాతం 17కు మించి ఉండకుండా చూసుకోవాలన్నారు. రైతులకు ఎక్కడ ధర ఎక్కువగా లభిస్తే అక్కడ విక్రయించవచ్చని సూచించారు. ధాన్యం ఆరబెట్టుకునేందుకు కల్లాలు లేకపోవడంతో ఒకట్రెండు శాతం ఎక్కువగా ఉన్నా ధాన్యం కొనుగోలు చేయాలని రైతు పసల కొండలరావు (కొండ్రుప్రోలు) అధికారులను కోరారు. దీనిపై జేసీ రామసుందర్‌రెడ్డి స్పందిస్తూ ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుంటామన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి జడ్.వెంకటేశ్వరరావు, ఆర్డీవోలు చెన్నయ్య, దాసిరాజు, సివిల్ సప్లయిస్ డీఎం శివరామప్రసాద్, డీఎస్‌వో సరోజ, తహసీల్దార్ వై.దుర్గాకిషోర్, ఏడీఏ పి.మురళీకృష్ణ, ఏవో ఆర్ఎస్.ప్రసాద్, వీఏఏలు టి.నవ్యశ్రీ, కే.నందిని పాల్గొన్నారు.

బాబుతో పొత్తు జనసైనికులకు నచ్చలేదు

- ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్
- వైఎస్సార్‌సీపీలో చేరిన జనసైనికులు



వైఎస్సార్‌సీపీలో చేరిన జన సైనికులకు పార్టీ కండువా కప్పుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

సాక్షి, భీమవరం: అవినీతి పరుడైన చంద్రబాబుతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేతులు కలపడాన్ని జనసైనికులు జీర్ణించుకోలేకపోతున్నారని ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో మండల కేంద్రమైన వీరవాసరం, మెంటేపూడి గ్రామానికి చెందిన జనసైనికులు వైఎస్సార్‌సీపీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన ఆయన జన సైనికులకు పార్టీ కండువా కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికలలో కూడా జనసైనికులు తన వెంటే ఉన్నారని, అయితే 2019 ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ నేరుగా భీమవరం నుంచి పోటీ చేయడంతో, పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అవుతారనే భావంతో అప్పటివరకు తన వెంట ఉన్న జన సైనికులు పవన్‌కు మద్దతు ఇచ్చారన్నారు. తాను జనసేనలోకి రావాలని వారు కోరుకున్నారని, అయితే తాను మాత్రం ప్రజలకు సేవ చేసే వైఎస్సార్‌సీపీలోకి వారిని తీసుకురావాలని భావించానన్నారు. వారికి తనకు మధ్య కేవలం మానసిక సంఘర్షణ మాత్రమే ఉందని, అంతకుమించి మరొకటి లేదని అన్నారు. పవన్ కల్యాణ్ చంద్రబాబుతో చేతులు కలపడాన్ని ఆత్మాభిమానం గల జనసైనికులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. జన సైనికులు తిరిగి సొంత గూటికి రావాలని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

వైఎస్ జగన్‌కు అండగా ఉందాం

జైలులో చంద్రబాబును కలిసి పరామర్శించి బయటకు వచ్చిన పవన్ పొత్తుల కోసం మాట్లాడటం, చంద్రబాబుతో కలిసి పోటీ చేస్తానని ప్రకటించడం ఈ సంఘటనలు ఆత్మాభిమానం గల జనసైనికులు భరించలేకపోతున్నారని ఆయన వివరించారు. ఎప్పటి మాదిరిగానే అందరం కలిసి ఉందామని, ప్రజల కోసం పరితపించే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అండగా ఉందామని అన్నారు. అర్హత గల వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయని, 2019 ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని కూడా ఈ నాలుగేళ్ల పాలనలో 98 శాతంకు పైగా అమలు చేసిన ఘనత దేశంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని అన్నారు. ఇప్పటికీ కూడా మించిపోయిందేమీ లేదని, జన సైనికులు ప్రజాసేవ చేసి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవడానికి సరైన వేదిక వైఎస్సార్‌సీపీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో ముక్కు సుభేష్ కుమార్, ముక్కు వెంకటేష్, కాంతం వీర వెంకట సత్యనారాయణ, గోపా సూరిబాబు, దొడ్డ సత్యప్రసాద్, కొల్లా శివమణికంఠ, మోపిదేవి వెంకన్నబాబు, దంపనబోయిన సత్యనారాయణ, నల్లి సంతోష్, కొల్లా రాజేష్, నల్లి ఇజ్రాయిల్ తదితరులున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, పార్టీ నాయకులు గూడూరి ఓంకార్, కందుల సురేష్, నూకల కనకారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

నాడు–నేడు, హౌసింగ్‌పై కలెక్టర్ సమీక్ష



వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం (ప్రకాశంచౌక్): నాడు–నేడు, జీఈఆర్, హౌసింగ్, ప్రాధాన్యత భవనాలు తదితర అంశాలపై మండలాల వారీగా అధికారులతో కలెక్టర్ ప్రశాంతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అక్టోబర్ 16న ముఖ్యమంత్రి విశాఖపట్నం నుంచి స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్స్ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించనున్నారని తెలిపారు. అదే రోజు జిల్లాలో ప్రతి మండలంలో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు మండలస్థాయి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో తాడేపల్లిగూడెం, భీమవరం, నరసాపురం పట్టణాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడంతోపాటు, ఎంఓయులు కూడా చేసుకుంటామన్నారు. జిల్లాలో ఇంతవరకు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు తీసుకున్నవారు, తీసుకుంటున్నవారు, తీసుకోవాలని ఆసక్తి చూపేవారిని ఈ కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలన్నారు. సర్పంచ్ లాగిన్ క్రియేట్ చేసే ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని ఆమె ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు. గణపవరం, యలమంచిలి మండలాలు చురుగ్గా వ్యవహరించి మెరుగైన ఫలితాలు చూపాలని ఆదేశించారు. చైల్డ్ ఇన్ఫోలో జీఈఆర్ నమోదుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల స్థాయి అధికారులు వలంటీర్లు ఇచ్చిన సమాచారంపై పూర్తిగా ఆధారపడకుండా క్షేత్రస్థాయిలో సర్వే చేసి ఇన్ఫోలో పక్కాగా అప్‌డేట్ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వర్కులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలు పనులు వేగవంతం చేయాలని చెప్పారు. ప్రాధాన్యత భవనాలు పనుల పురోగతిపై ఆరా తీశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పీడీ డాక్టర్ ఆర్వీ ఆనంద్ కుమార్, డీఈ పిచ్చయ్య, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస రావు, ఐసిడిఎస్ పీడీ బి.సుజాతరాణి, డీఈవో ఆర్.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఎగుమతుల ప్రోత్సాహానికి చర్యలు

పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు

భీమవరం (ప్రకాశంచౌక్): కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రతి జిల్లా నుంచి ఎగుమతులను ప్రోత్సహించడానికి డిస్ట్రిక్ట్ ఏస్ ఎక్స్‌పోర్ట్ హబ్ (డీఈహెచ్) కార్యక్రమాన్ని ప్రారంభించింది. మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ఎగుమతిదారులు, స్థానిక పారిశ్రామికవేత్తలతో భాగస్వాముల సంప్రదింపుల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ సంయుక్త సంచాలకులు ఎ.రావు, జిల్లా పరిశ్రమల అధికారి వి. ఆదిశేషు, ఎఫ్ఐఈఓ సహాయ సంచాలకులు జి.రఘునాథ బాబు, జిల్లాలోని ఆక్వా పరిశ్రమలు, కొబ్బరి పీచు పరిశ్రమలు, నరసాపురం లేస్ తయారీదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎగుమతిదారులు, పారిశ్రామికవేత్తల సందేహాలను నివృత్తి చేసి, వారి సలహాలు, సూచనలు జిల్లా ఎగుమతుల ప్రణాళికలో పొందుపరుస్తామని తెలిపారు.

ఆకివీడులో భారీ చోరీ

తాళం వేసి ఉన్న ఇంట్లో రూ.9 లక్షల నగదు, 44.5 కాసుల బంగారం అపహరణ

ఆకివీడు: పట్టణంలో సోమవారం అర్ధరాత్రి తాళం వేసి ఉన్న ఓ చేపల వ్యాపారి ఇంట్లో భారీ దొంగతనం జరిగింది. వివరాల్లోకి వెళితే.. స్థానిక హోల్‌సేల్ మార్కెట్‌లో చేపల వ్యాపారం చేస్తున్న కేవీఆర్ బాబు చేపల ప్యాకింగ్ నిమిత్తం పర్లాంగు దూరంలో ఉన్న చేపల ప్యాకింగ్ షెడ్డు వద్ద సోమవారం రాత్రి ఒంటి గంట వరకు ప్యాకింగ్ పనులు చేయిస్తున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు అతని భార్య ఊరు వెళ్లారు. ఇంటి రెండో అంతస్తులో మరో కుటుంబం అద్దెకు ఉంటోంది. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని ఆగంతకులు ఇంటి తాళాలు బద్దలకొట్టి బీరువాకు సమీపంలో ఉన్న తాళాలతో తెరిచి అందులో ఉన్న 44.5 కాసుల బంగారు ఆభరణాలు, రూ.9 లక్షల నగదును దోచుకుపోయారు. బీరువాలో ఇంకా ఉన్న కొన్ని బంగారు, రోల్‌గోల్డ్ ఆభరణాల్ని వదిలివేశారు. అర్ధరాత్రి సమయంలో ఇంటికి సమీపంలోని అపార్ట్‌మెంట్ వద్ద కాపలా కాస్తున్న నైట్‌వాచ్‌మెన్ మోటారు సైకిల్‌పై వెళుతున్న ఇద్దరు వ్యక్తుల్ని చూసినట్లు, అటువైపుగా వెళ్లి మళ్లీ తిరిగి రాలేదని బాధితుల ఇంటివద్ద ఉన్న వారికి చెప్పినట్లు చెబుతున్నారు.



చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న ఎస్పీ రవిప్రకాష్

ప్యాకింగ్ షెడ్డు నుంచి ఇంటికి చేరుకున్న కేవీఆర్ బాబు తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించి ఇంట్లో వెళ్లగా తెరిచి ఉన్న బీరువా చూసి అందులో నగదు, బంగారం చోరీకి గురైనట్లు గుర్తించారు. మంగళవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేయగా, సంఘటనా స్థలాన్ని ఎస్పీ రవిప్రకాష్, డీఎస్పీ శ్రీనాథ్, ఆకివీడు రూరల్ సీఐ కె.సత్యనారాయణ, ఎస్సై నాగరాజు సందర్శించి చోరీ తీరును పరిశీలించారు. క్లూస్ టీమ్ ఆధారాల సేకరణ కోసం ప్రయత్నించారు. స్థానికులే చోరీకి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ఎస్పీ రవిప్రకాష్ చెప్పారు.

క్రికెట్ బెట్టింగ్‌పై మెరుపు దాడి

మోగల్లులో 14 మంది అరెస్టు.. మరో 11 మందిపై కేసు

పాలకోడేరు: మోగల్లులో క్రికెట్ బెట్టింగ్ స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేసి ఇద్దరు నిర్వాహకులతో సహా 14 మంది వ్యక్తులను అరెస్టు చేశారు. భీమవరం డీఎస్పీ శ్రీనాథ్ పాలకోడేరులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. తమకు అందిన సమాచారం మేరకు ఎస్పీ యు.రవిప్రకాష్ ఆదేశాలతో భీమవరం రూరల్ సీఐ సత్యకిషోర్, పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు సిబ్బందితో కలిసి మోగల్లులోని పాత నేరస్తులు చెటోలు ప్రసాద్ అలియాస్ పవన్ ఇంటిపై దాడి చేయగా, అల్లూరి సీతారామరాజుతో కలిసి వరల్డ్ కప్ క్రికెట్ పోటీలకు సంబంధించి బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. వీరితో పాటు మరో 12 మంది కూడా ఈ బెట్టింగ్‌లలో ఉండగా వారందరినీ అదుపులోకి తీసుకున్నామని డీఎస్పీ చెప్పారు. ప్రసాద్ నుంచి ఎల్‌సీడీ టీవీ, రూ.42 వేల నగదు, ఫోన్ నంబర్లు రాసుకున్న బుక్, సీతారామరాజు నుంచి రూ.7 వేల నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులను విచారణ చేయగా దొమ్మేరు గ్రామానికి చెందిన బండారుపల్లి నవీన్ అలియాస్ వర్మకు వీరికి లింకులు ఉన్నాయని, దీంతో మరో 11 మంది నిందితులను గుర్తించి వారిపై కూడా కేసు నమోదు చేశామన్నారు. వీరిని త్వరలో అరెస్టు చేస్తామని డీఎస్పీ తెలిపారు. క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీనాథ్ హెచ్చరించారు. భీమవరం రూరల్ సీఐ సత్యకిషోర్, ఎస్సై నాళం శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనాథ్, చిత్రంలో సీఐ సత్యకిషోర్, ఎస్సై నాళం శ్రీనివాసరావు

అప్పనపేటలో మహిళ దారుణ హత్య

ఆస్తి తగాదాలో పచ్చడి బండతో తలపై కొట్టిన ప్రియుడు

గణపవరం: అప్పనపేటలో మంగళవారం ఒక మహిళ దారుణ హత్యకు గురైంది. ఆస్తి తగాదా విషయంలో సహజీవనం చేస్తున్న వ్యక్తే ఆమెను పచ్చడి బండతో తలపై కొట్టడంతో ప్రాణాలు కోల్పోయింది. ఎస్సై వేముల వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం అప్పనపేట గ్రామానికి చెందిన తోట వెంకటేశ్వరరావు 20 ఏళ్లుగా రమాదేవి అనే మహిళతో సహజీవనం చేస్తున్నాడు. అంతకు ముందే వీరిద్దరికి వేర్వేరుగా వివాహాలు జరిగాయి. ఇటీవల వెంకటేశ్వరరావు మొదటి భార్య నాంచారమ్మ భర్త దగ్గరకు రావడంతో వీరి మధ్య గొడవలు మొదలయ్యాయి. వీరు నివసిస్తున్న ఇల్లు గురించి ఎక్కువగా వెంకటేశ్వరరావు, నాంచారమ్మ గొడవలు పడుతుండేవారు. మంగళవారం ఉదయం మళ్లీ ముగ్గురి మధ్య గొడవ ప్రారంభమవడంతో వెంకటేశ్వరరావు పచ్చడి బండతో రమాదేవి తలపై కొట్టడంతో స్పృహతప్పి పడిపోయింది. ఈ విషయాన్ని కొందరు గణపవరం పోలీసులకు తెలియజేయడంతో ఎస్సై వేముల వెంకటేశ్వరరావు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని కొన ఊపిరితో ఉన్న రమాదేవిని కానిస్టేబుళ్లు కాంతారావు, జగపతి, సత్యనారాయణ ఆటోలో తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా ఆమె అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఎస్పీ రవిప్రకాష్, ఘటనా స్థలాన్ని పరిశీలించి తాడేపల్లిగూడెం సీఐ ఎస్ఎస్ మూర్తి, ఎస్సైకు సూచనలు ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



తలపై తీవ్ర గాయంతో రక్తమోడుతున్న రమాదేవి

బైక్ దొంగల అరెస్టు

నిడదవోలు: ఇద్దరు బైక్ దొంగలను నిడదవోలు పట్టణ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఎస్సై పి.నాగరాజు కథనం ప్రకారం.. తన బైక్ పోయిందంటూ బెండపూడి గ్రామానికి చెందిన గోపిచిట్టి తేజ రామకృష్ణ ఈ నెల 9న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో తణుకు మండలం సజ్జాపురం గ్రామానికి చెందిన లకోక్కల నవీప్రేమ్, సిద్ధాంతం గ్రామానికి చెందిన కుడుపూడి వసంత శేఖర్‌లను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.80 వేల విలువైన రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై భీమవరం, తణుకు, పెనుగొండ, ఇరగవరం పోలీస్‌స్టేషన్లలో 30కి పైగా కేసులున్నాయని ఎస్సై నాగరాజు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India — ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

[illegible] ... తేది.27.10.2023 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు, బిడ్ పెంపుదల మొత్తం & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

బుధవారం మార్కెట్ బ్రాంచ్, భీమవరం — ఫోన్: 08816-234189

1) ఋణగ్రహీత పేరు : శ్రీ బెల్లంకొండ కిరణ్ కిషోర్, [illegible] హామీదారు : శ్రీ సిమ్మల శ్రీ రాధాకృష్ణ, [illegible]
బకాయి మొత్తం : రూ. 27,98,860.33 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.28,69,000/- | ధరావత్తు : రూ.2,86,900/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.29,000/-

2) [illegible]
రిజర్వు ధర : రూ.8,41,000/- | ధరావత్తు : రూ.84,100/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.9,000/-

తణుకు బ్రాంచ్ — ఫోన్ నెం.08819-228699, 223299

3) [illegible] బకాయి మొత్తం : రూ.46,48,033/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. [illegible]
రిజర్వు ధర : రూ.46,53,000/- | ధరావత్తు : రూ.4,65,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.47,000/-

4) [illegible]
రిజర్వు ధర : రూ.5,06,88,000/- | ధరావత్తు : రూ.50,68,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.5,07,000/-
[illegible]
రిజర్వు ధర : రూ.62,64,000/- | ధరావత్తు : రూ.6,26,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.63,000/-
[illegible]
రిజర్వు ధర : రూ.5,82,08,000/- | ధరావత్తు : రూ.58,20,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.5,83,000/-

ఏలూరుపాడు బ్రాంచ్ — ఫోన్: 08816-245379

5) [illegible] బకాయి మొత్తం : రూ.13,21,460.38 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. [illegible]
రిజర్వు ధర : రూ.10,53,000/- | ధరావత్తు : రూ.1,05,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,000/-

భీమవరం UBI బ్రాంచ్ (49620) — ఫోన్: 08816-223584, 229203

6) [illegible] బకాయి మొత్తం : రూ.52,75,513.21 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. [illegible]
రిజర్వు ధర : రూ.39,84,000/- | ధరావత్తు : రూ.3,98,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.40,000/-

7) [illegible] బకాయి మొత్తం : రూ.38,40,562.30 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. [illegible]
రిజర్వు ధర : రూ.35,79,000/- | ధరావత్తు : రూ.3,57,900/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.36,000/-

8) [illegible] బకాయి మొత్తం : రూ.29,82,174/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. [illegible]
రిజర్వు ధర : రూ.34,60,000/- | ధరావత్తు : రూ.3,46,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.35,000/-

పాలకొల్లు బ్రాంచ్ — ఫోన్: 08814-224482

9) [illegible] బకాయి మొత్తం : రూ.38,92,951.86 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. [illegible]
రిజర్వు ధర : రూ.23,08,000/- | ధరావత్తు : రూ.2,30,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.24,000/-

10) [illegible] బకాయి మొత్తం : రూ.71,26,669.91 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. [illegible]
రిజర్వు ధర : రూ.12,96,000/- | ధరావత్తు : రూ.1,29,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.13,000/-
[illegible]
రిజర్వు ధర : రూ.18,34,000/- | ధరావత్తు : రూ.1,83,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.19,000/-

11) [illegible] బకాయి మొత్తం : రూ.63,55,832.36 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. [illegible]
రిజర్వు ధర : రూ.36,78,000/- | ధరావత్తు : రూ.3,67,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.37,000/-

12) [illegible] బకాయి మొత్తం : రూ.46,79,716.01 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. [illegible]
రిజర్వు ధర : రూ.48,92,000/- | ధరావత్తు : రూ.4,89,200/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.49,000/-

పేరుపాలెం బ్రాంచ్ (09031) — ఫోన్ నెం.08814-284144

13) [illegible] బకాయి మొత్తం : రూ.4,14,391/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. [illegible]
రిజర్వు ధర : రూ.6,16,000/- | ధరావత్తు : రూ.61,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.7,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 27.10.2023 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు (10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

[illegible] https://ibapi.in [illegible] www.unionbankofindia.co.in [illegible] ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com

[illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద [illegible]

తేది : 09.10.2023, ప్రదేశం : భీమవరం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్లుప్తంగా

గణేష్ యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన



అన్నదానం చేస్తున్న పేరిచర్ల మురళీకృష్ణంరాజు, యూత్ సభ్యులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా రామారావుపేట లోని గణేష్ యూత్ ఆధ్వర్యంలో మంగళ వారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాలను పేరిచర్ల ఫౌండేషన్ చైర్మన్ మురళీకృష్ణంరాజు పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ యువత దైవిక, సామా జిక కార్యక్రమాలు చేయడం అభినందనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

గణేష్ నగర్‌లో..

గణేష్ నగర్‌లో శ్రీ సిద్ధి వినాయక స్వామి 37వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం మహా అన్నప్రసాదం జరిగింది. అధిక సం ఖ్యలో భక్తులు స్వామి వారి ప్రసాదాన్ని స్వీక రించారు. ఈ కార్యక్రమాలను కల్యాణం రామచంద్రరావు, మారుతి, నాగేశ్వరరావు, సాయి, సతీష్, రామసుబ్బారావు, రాజు, సీతారామయ్యలు పర్యవేక్షించారు.

పట్టణంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్



2వ వార్డులో శానిటేషన్ డ్రైవ్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ శామ్యూల్

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశాలు మేరకు మున్సిపల్ కమిషనర్ డా.అనపర్తి శామ్యూల్ ఆధ్వర్యంలో 2వ వార్డులో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ని మంగళవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కమిషనర్ శామ్యూల్ మాట్లాడుతూ ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉం చుకోవాలన్నారు. పరిశుద్ధ్య సిబ్బందికి ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పుర పాలక సంఘం అధికారులు హరి ప్రసాద్, రవి కుమార్, శ్రీనివాస్, సీతారామ్, శ్రీమన్నారా యణ, వైఎస్సార్ సీపీ నాయకురాలు పత్సమ ట్ల సావిత్రి, సచివాలయం సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.

బండారు సత్యనారాయణ అనుచిత వ్యాఖ్యలను ఖండించాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): మంత్రి రోజా మీద బండారు సత్యనారాయణ చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ముఖ్యంగా మహిళా లోకం ఖండించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు అన్నారు. స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలో మంగళవారం జరిగిన మాల మహానాడు సమావేశంలో మంగరాజు మాట్లాడుతూ బం డారు సత్యనారాయణ చేసిన అనుచిత వ్యాఖ్య లను సిని ప్రముఖులు, రాష్ట్ర మంత్రులు ఖం డించారన్నారు. చంద్రబాబు చేసిన అవినీతి వల్లే ఆయన జైలులో ఉన్నారని, ఆ విషయం ప్రజలకు తెలుసన్నారు. టీడీపీ శ్రేణులు చంద్ర బాబు కోసం కంచాలు కొట్టినా ఉపయోగం లేదని తెలిపారు. 2024 ఎన్నికల్లో మళ్లీ జగన్ మోహన్‌రెడ్డి సీఎం కావడం తథ్యమన్నారు.ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాస్, పురుషో త్తం, వెంకటరత్నం, సునీల్ బాబు, సందీప్‌లు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



తణుకులో డిగ్రీ విద్యార్థినికి చెక్కును అందజేస్తున్న మానవత సంస్థ సభ్యులు

తణుకు టౌన్: తణుకు మానవత సంస్థ ఆధ్వ ర్యంలో డిగ్రీ విద్యార్థినీకి తన కళాశాల ఫీజు నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సహాయం అం దజేసినట్లు ఆసంస్థ అధ్యక్షుడు ఏ బాలాజీ తెలి పారు. మంగళవారం తణుకు మానవత సంస్థ ఆధ్వర్యంలో తణుకు సిద్ధార్థ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ కె భవానికి రూ. 10 వేల చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో మానవత శాంతి ర్యాలీ జిల్లా చైర్మన్ గమిని రాంబాబు, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు మల్లిన అరుణ సారథి, కార్యదర్శి సోమేశ్వరరావు, కాశీ విశ్వనాథం, ఎస్వీ సతీష్ బాబు, ఆనందం మస్తాన్‌రావు, రామకాశీ, పీ కృష్ణంరాజు, కె సత్యనారాయణ, పులమాల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

ఇరగవరం: ఎరువులు, పురుగు మందులు కొను గోలు చేసిన రైతులకు తప్పనిసరిగా డీలర్లు రసీ దులు ఇవ్వాలని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌ఐ రంజిత్‌కుమార్ తెలిపారు. మంగళవారం కంతేరు గ్రామంలో దీవెన ఆగ్రో అండ్‌కెమికల్స్ ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఎరువులు, పురుగు మందుల నిల్వలు, రికార్డు లను పరిశీలించారు. అధిక రేట్లకు ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే సంబంధిత డీల ర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామ న్నారు. ఏవో పి సురేష్, మండల వ్యవసాయ అధికారి వై రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

సర్వాంగ సుందరంగా దువ్వ జగనన్న కాలనీ

- సీఎం జగన్ చేతుల మీదుగా వర్చువల్‌గా రేపు ప్రారంభం
- సన్నాహాలు చేస్తున్న అధికార యంత్రాంగం



దువ్వ గ్రామంలో జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన ప్రవేశ ద్వారం



దువ్వ జగనన్న కాలనీలో ప్రభుత్వం నిర్మించిన గృహాలు

తణుకు టౌన్: మండలంలోని దువ్వలో జగనన్న కాలనీ సర్వాగ సుందరంగా సిద్ధమైంది. ఈ కాల నీని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా గురువారం ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యం లో దువ్వ అధికారులు ప్రారంభ సన్నాహాలు చేస్తు న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర నాయకులు, అధి కారులు పాల్గొంటారని తెలిపారు. నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా తణుకు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లోని పేదలకు సుమారు 400 ఎకరాల భూమిని సేకరిం చి మొత్తం 25 జగనన్న కాలనీల్లో 18 వేల మంది పేదలకు స్థలాలు అందజేశారు. వాటిలో తణుకు రూరల్ మండలం దువ్వ గ్రామంలోని జగనన్న కాలనీలో మొత్తం 730 మందికి ఇళ్ల స్థలాలు అం దించగా వాటిలో 680 ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. వాటిలో సుమారు 100 మంది ఆప్షన్ 3లో ప్రత్యేక ఏజెన్సీ ద్వారా ప్రభుత్వమే ఇళ్లను నిర్మాణం చేపట్టింది. దువ్వ గ్రామంలో ప్రత్యేకంగా వయ్యేరు ఏటి గట్టు ప్రాం తంలో 43 కుటుంబాలకు ఆప్షన్ 3లో ప్రభు త్వమే ఇళ్ల నిర్మాణం చేపట్టింది. దీనితో ప్రతీ ఏటా వయ్యేరు వరద కారణంగా ఇళ్లు మునిగి నిరాశ్ర యులయ్యే ప్రజలకు జగనన్న కాలనీతో ఏర్పా టుతో సంచార ప్రజలకు స్థిర నివాసంతో సొంత గూడు ఏర్పడింది. మండలంలో కొత్తగా ఏర్పా టైన జగనన్న కాలనీలు ప్రత్యేక గ్రామాలు రూపు దిద్దుకుంటున్నాయి. ఇప్పటికే అధికారులు కాల నీలో పర్యటించి లబ్ధిదారులకు తగు సూచనలు చేశారు. మిగిలిన తుది దశ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కాలనీని మం గళవారం గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికా రులు, ఇతర రెవిన్యూ అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు.

పేదవాడి సొంతింటి కల నెరవేర్చాం



తణుకు నియోజకవర్గంలో సుమారు 20 వేల మంది ఇళ్లు లేని నిరుపేదలకు నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పేరుతో ప్రతీ ఒక్కరికీ స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మా ణానికి నిధులు ఇచ్చాం. గత టీడీపీ హయంలో కేవలం ఒక్క ఇంటిని కూడా నిర్మించలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో పేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చాం. తణుకు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పేదలకు సొంత గూడు కల్పించాం. జగనన్న పాలన పేదలకు స్వర్ణ యుగం. చరిత్రలో ఈ అభివృద్ధి సుస్థిరంగా నిలిచిపోతుందన్నారు.

– కారుమూరి వెంకట నాగేశ్వరరావు,
రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి

ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటించాలి



పట్టణంలోని 10వ వార్డులో ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్యశాఖ సిబ్బంది

తాడేపల్లిగూడెం (టీఓసీ): ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలను పాటించాలని, ఆరోగ్య భద్రతలో భాగంగా ప్రజలందరూ జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పట్టణ సబ్ యూనిట్ అధికారి వై.వి.లక్ష్మణరావు అన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రం బేబి సెం టర్ పరిధిలోని 10వ వార్డులో మంగళవారం ఇం టింటికీ వెళ్లి ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజ లకు పిలుపునిచ్చారు. వార్డులో ర్యాలీ జరిగింది. నీటి నిల్వలు లేకుండా చేసుకొని వారానికి ఒక్కసారి ఫ్రై డే, డ్రై డే పాటించాలన్నారు. పట్టణం లో 14వ తేదీన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ప్రాంగణంలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆరోగ్య కార్యదర్శులు మేరీ, ఆశలు ఎం.ప్రశాంతి, ఆరోగ్య సహాయకులు ఈ.కాంతారావు పాల్గొన్నారు.

'సురక్ష'తో పేదలకు కార్పొరేట్ వైద్యం



పెంటపాడు: బేసిక్ స్కూల్ వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ దాసరి హైమావతి, తదితరులు



పెంటపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ వద్ద పోటెత్తిన ప్రజలు

గ్రామాల్లో ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

పెంటపాడు : పేదలకు పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీపీ దాసరి హైమావతి పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మం గళవారం పెంటపాడు ప్రభుత్వ బేసిక్ పాఠశాలలో ఆమె ప్రారంభించారు. ఈ సం దర్భంగా సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ అధ్య క్షతన జరిగిన సమావేశంలో పీపీ మాట్లా డుతూ ప్రజల ఆరోగ్యం కోసం వైద్యసేవలే పరమావధిగా భావించి నేడు పేదలకు ఇం టింటికీ ఉచిత వైద్యసేవలు చేయిస్తున్న జగ నన్నను ప్రజలు తప్పక ఆదరించాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా మంచి వైద్యం అందుతోందన్నారు. సుగర్ బీపీ, ఈసీజీ, పలురకాల వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తున్నారన్నారు. జగనన్న సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవా లన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ, ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రె డ్డిలు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్యసురక్ష వల్ల ఖర్చులేకుండా ప్రతి పేదవానికి ఉచిత వైద్యం అందించడం జరుగుతుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఇటువం టి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సూరి



తాడేపల్లిగూడెంరూరల్: పట్టింపాలెంలో ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

బాబు, దేవాబత్తుల నాగమణి, గ్రంథాలయ అధ్యక్షుడు కర్రి వరహాలరెడ్డి, పార్టీ యూత్ అధ్యక్షుడు కొవ్వూరి భాస్కరరెడ్డి, బర్ల జయ రాంబాబు, తాడేపల్లి ఈశ్వరరావు, ప్రేమ్‌కు మార్, కాపుసంఘ నాయకులు పాలూరి రాం బాబు, పార్టీ నాయకులు నల్లమిల్లి విజయా నందరెడ్డి, బండారు రాంబాబు, కొలుపూరి శివకిరణ్, గోకా వెంకటేశ్వరరావు, ములగాల రామసత్యనారాయణ, పెంటపాడు, ముదునూరు వైద్యాధికారులు వి. మౌనిక, డాక్టర్ పూజిత, పెంటపాడు కార్యదర్శి కేవీ రామారావు, ప్రత్యేక వైద్యులు విజయ్ కుమా ర్(ఆర్థో), అహ్మద్ ఉన్నీసాబేగం (గైన కాలజీ), కంటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, తదితర వైద్యులు వచ్చిన రోగులకు పలు రకాల వైద్యపరీక్షలు చేశారు. నేత్రశిబిరంలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలో అత్యధికంగా షుగర్, బీపీ వ్యాధి గ్రస్తులు పరీక్షలు చేయించుకొన్నారు. ఉద యం నుండి మధ్యాహ్నం వరకు రోగులు శిబిరంలో పోటెత్తారు. ఈ శిబిరంలో ఎం పీహెచ్‌ఈవో సత్యనారాయణ, ఎం. సాయి బాబా, మారిశెట్టి తేజోనాథ్, ముదునూరు, పెంటపాడు పీహెచ్‌సీలకు చెందిన వైద్యసి బ్బంది, ఈశ్వరి, మెర్సీ, రజనీరత్నం, నాగ మణి, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలతో పాటు, తహసిల్దార్ జీవీ శేషగిరిరావు, ఎంపీ డీవో సీహెచ్. బాలాజీ, కర్రి పృథ్వీకుమార్ రెడ్డి, దేవాబత్తుల బాబి, సత్యముత్యప్రసాద్ రెడ్డి, ఈవోపీఆర్డీ ప్రసాద్, వలంటీర్లు, సచివా లయ సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జీజీబీ విజయలక్ష్మి, పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఎంతో మేలు

తణుకు టౌన్ : జగనన్న ఆరోగ్య సురక్ష పథ కాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణదేవి కోరారు. మంగళవారం తణుకు మండలం ముద్దాపురం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబి రంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సం దర్భంగా గ్రామంలో నిర్వహించిన శిబిరం లో ఇద్దరు ఎంబీబీఎస్ వైద్యులు, ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు మొత్తం 717 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు ఎంపీడీవో కె కిర ణ్‌కుమార్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారి పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరి గిన ఈశిబిరంలో 10 మంది టెలిమెడిసిన్ పద్ధతిలో వైద్య సహాయం పొందారు. ఈశిబి రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ వెంక టలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది పోషకాహార పదార్థాలల తయారీ, ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మజ్జి పద్మ, గ్రామ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు టీ నాగ సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యు రాలు కృష్ణవేణి, నాయకులతో వైద్య సిబ్బం ది వలంటీర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

700మందికి వైద్య పరీక్షలు

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని పట్టింపాలెం గ్రామంలో మంగళవారం జగ నన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ముత్యాల ఆం జనేయులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. అందరి సంపూర్ణ ఆరోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష శిబి రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం 700మందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొనిగే పోతన్న, ఎమ్పీటీసీ జాపల్లి సత్యవతి, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, సచివాలయ, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి

ఇరగవరం: అందరికి జగనన్న ఆరోగ్య సుర క్షలో సంపూర్ణ ఆరోగ్యం చేకురుతుందని జెడ్పీటీసీ పంపన అంజిబాబు అన్నారు. మంగళవారం రేలంగి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమ న్నారు. రేలంగి గ్రామంలో ముందుగా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే నిర్వహించి గ్రామంలో టోకెన్లు ఇవ్వడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేబ్రోలు స్వరాజ్యం , ఎమ్పీటీసీలు దాసిరెడ్డి మహలక్ష్మి, మెట్ల కిరణ్మయి, డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, వైస్ ఎంపీపీ చీలీ మెంటరావు, సొసైటి అధ్య క్షుడు నడుంపల్లి శ్రీరామారాజు, ఎమ్పీడీవో ఎ శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు చేబ్రోలు పెద్దిరాజు, మైనం పాము, వడ్డే మార్కేండేయులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి



విజయవాడలో సమరోత్సాహంతో ఫ్లెక్సీని చూపుతున్న మండల పార్టీ అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్ (ఫైల్)

పెంటపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కై గాల శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పెంటపాడులో జగనన్న సురక్ష శిబిరం అనంతరం బేసిక్‌సూ కల్ వద్ద మాట్లాడారు. విజయవాడలో సీఎం జగనన్న ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వైఎస్సార్ సీపీ ప్రతినిధుల సభ ఉత్సాహంగా సాగిందన్నారు. రానున్న ఎన్నికల కోసం ఇప్పటి నుం చే సంక్షేమం, అభివృద్ధి పేరిట పలు పథకాలు గ్రామీణ ప్రజలకు వివ రిస్తామని తెలిపారు. తనతో పాటు, విజయవాడ తరలివెళ్లిన నాయకు లలో ఎంపీపీ దాసరి హైమావతి, మండల గృహసారథుల కన్వీనర్ మైలవరపు పెదబాబు, వైఎస్సార్ సీపీ మండల గౌరవ అధ్యక్షుడు గుండుమోగుల సాంబయ్య, రావిపాడు ఎం పీటీసీ సభ్యులు బొచ్చెల తాతారావు, మండల వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు కట్టుబోయిన కృష్ణప్రసాద్, వైఎస్ ఎంపీపీ కొణతాల వెంకట్రావు, పార్టీ నాయకులు ములగాల రామసత్యనారాయణ, ఎస్సీ నాయకులు డెక్కపాటి వెం కటరమణ, పలు గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు భారీ సంఖ్యలో విజయ వాడ సభకు తరలివెళ్లినట్లు ఆయన తెలిపారు.

దివ్యాంగ పిల్లలను ఆదరించాలి



పిల్లల పురోగతిని తల్లిదండ్రులను అడిగి తెలుసుకొంటున్న జడ్జి సూర్య కిరణ్‌శ్రీ

తాడేపల్లిగూడెం (టీఓసీ): దివ్యాంగుల పిల్ల లకు దాతలు చేస్తున్న సేవలు అభినందనీ యమని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సూర్య కిరణ్ శ్రీ అన్నారు. భవిత సెంట ర్‌లో మంగళవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలను అందరు పిల్లలు మాదిరిగానే సమానంగా ప్రతి ఒక్కరూ చూడాలన్నారు. అప్పుడే వారి మానసికంగా అభి వృద్ధి చెందుతారని చెప్పారు. జిల్లా స్థాయిలో ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపా ధ్యాయులు ఎస్కే బాలీశ్వరయ్య, కోర్టు సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూడండి



మాట్లాడుతున్న పౌర సరఫరాల శాఖ వైస్ చైర్మన్ వీరపాండ్యన్, జేసి ఎస్.రామసుందర్‌రెడ్డి

తాడేపల్లిగూడెం: ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూడాలని పౌర సరఫరాల శాఖ వైస్ చైర్మన్ వీరపాండ్యన్ కోరారు. కొనుగోలుపై సోమవారం స్థానిక పురపాలక సంఘ సమావేశ మం దిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఎలాం టి ఇబ్బందులు లేకుండా సీఎం ప్రతి ఒక్క అంశాన్ని ఆలోచించి రైతుల పక్షాన దిశానిర్దేశం చేయడం జరి గిందన్నారు. ఏ విధమైన సమస్య వచ్చినా అధికారు లకు తెలియజేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసిన యంత్రాలతో తేమశాతం, డేటా యంత్రీప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలిం చాలన్నారు. జిల్లా జాయింటు కలెక్టర్ ఎస్.రామసుం దర్‌రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు నిమిత్తం నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామ న్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సాంకేతిక సిబ్బంది , డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. గత రబీ, ఖరీఫ్ సీజ న్లలో ఎదుర్కొన్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు చేపట్టామన్నారు. రైతుల నుంచి కూడా స్వయంగా సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన గోనెసంచులను ఎప్పటి కప్పుడు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం, భీమవరం ఆర్డీఓలు కె.చెన్నయ్య, దాసి రాజు, సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ టి.శివరామప్ర సాద్, డీఎస్ఓ యన్.సరోజ, జిల్లా వ్యవసా యాధికారి జడ్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

తణుకు టౌన్: విద్యార్థుల చదువులపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని తణుకు రూరల్ మండలం తేతలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కేవీ రంగయ్య, పైడిపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎం ఏడుకొండలు కోరారు. మంగళవారం పాఠశాలలో నిర్వ హించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో వారు మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపించాలన్నారు. అదే విధంగా విద్యార్థులు కూడా ప్రణాళికబద్ధంగా తమ చదువులు కొనసాగించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల పీసీ కమిటీ సభ్యులు, పాఠశాలల ఉపా ధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

తపాలా శాఖ సేవలను వినియోగించుకోవాలి



భీమవరంలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ స్కీమ్ పత్రాలను అందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: తపాలా శాఖలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువలో అమలు జరుగుతు న్నాయని భీమవరం హెడ్ పోస్ట్ మాస్టర్ ఎస్ఎన్ సీహెచ్ ఆచార్యులు అన్నారు. శ్రీవిజ్ఞాన వేదిక, తపాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత ప్రభుత్వ తపాల శాఖ వారోత్సవాల్లో భాగంగా మం గళవారం కేజీఆర్ఎల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సహకారంతో తపాలా శాఖ సంక్షేమ పథ కాలు విద్యార్థులకు సంబంధించిన పోస్టల్ పథ కాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్యులు మాట్లాడుతూ మహిళ సమ్మాన్, సేవింగ్స్ సర్టిఫికెట్స్, 21 ఏళ్ల సుకన్య సమృద్ధి స్కీమ్ ఇటువంటి పథకాలు విశేషంగా సమాజంలో నడుస్తున్నాయన్నారు. పోస్టల్ మార్కె టింగ్ ఎగ్జిక్యూటివ్ కె శ్రీనివాస్ పోస్ట్ పథకాలపై వివరించారు. అనంతరం విద్యార్థులకు పోస్టల్ స్కీమ్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మెంటే హరినాథ్‌బాబు, చెరు కువాడ రంగసాయి, ఐ రామచంద్రమూర్తి, ఎన్ఎస్ ఎస్ ఆఫీసర్ సుధాకర్, జ్యోతి, అరసవల్లి సుబ్ర మణ్యం తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీల దొంగ అరెస్టు

సాక్షి, భీమవరం: వాహనాల్లో బ్యాటరీలు దొంగిలి స్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు మంగళవారం భీమ వరం టుటౌన్ సీఐ జి.శ్రీనివాస్ చెప్పారు. టుటౌన్ పరిధిలోని రాయలం, బైపాస్ రోడ్డు ప్రాంతాల్లోని లారీలు, ట్రాక్టర్లలోని బ్యాటరీలను పాలకోడేరు మం డలం మోగల్లు గ్రామానికి చెందిన పి మణికంఠ దొం గిలించడంతో కేసు నమోదు చేసి మణికంఠను అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాస్ చెప్పారు.